# తెలంగాణ ఆర్టీసీ కార్గోలో కంత్రీలు

### కార్గోలోని ఉద్యోగులు కొందరితో కుమ్మక్కై విలువైన వస్తువులను మాయం చేస్తున్న కార్గో ఉద్యోగస్తులు..

### రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని ఉమ్మి చేస్తున్న కార్గో ఉద్యోగస్తులపై చర్య తీసుకోవాలని సజ్జనార్‌కు వినతి



మధిర,జనవరి31: ఎంతో నమ్మకంగా పనిచేయవలసిన ఉద్యోగస్తులే ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వినియోగదారుల వస్తువులను దొంగలించి ఏమీ తెలియనట్లు నటిస్తున్నారు.. టిఎస్ఆర్ టిసి కార్గోలో ఉద్యోగస్తుల ఆగడాలు రాష్ట్రంలో రోజురోజుకు తారాస్థాయికి చేరింది. ప్రైవేట్ రవాణా వ్యవస్థ ట్రాన్స్పోర్ట్ పై నమ్మకం లేక ఆర్టీసీ రవాణా వ్యవస్థను నమ్ముకొని ఎందరో కార్గో ద్వారా తమ తమ వస్తువులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి చేరవేసేందుకు ఉపయోగపడుతున్నారు. ఈ సమయంలో కార్గోలో కేజీల ప్రకారం నిలువ కట్టడం వల్ల లక్షల్లో ఉన్న వస్తువులు కూడా పేజీల్లో లెక్క కట్టడంతో వెయ్యిల్లో మాత్రమే వాటిలో ఉన్నట్లు కస్టమర్ డిక్లరేషన్ ఫామ్ లో నమోదు చేస్తున్నారు కొందరు కార్గో కంత్రిలు.. అదేవిధంగా కొందరు ఎక్కువ విలువ కలిగిన వస్తువులు కూడా చార్జెస్ తగ్గించుకోవడం కోసం తక్కువగా నమోదు చేస్తూ ఇదే అదనగా కార్గోనే అంతర్గతంగా కొందరు ఉద్యోగస్తులు డ్రైవర్లతో కుమ్మక్కై విలువైన వస్తువులను దొంగలిస్తూ టిఎస్ఆర్టిసి కార్గోపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని పోగొడుతున్న వైనం.. ఖమ్మం జిల్లా మధిర కు చెందిన ఆళ్ల రాజేష్ అనే వ్యక్తికి కార్గో ద్వారా పంపించిన వస్తువులు అతనికి చేరకపోగా.. నెల 15 రోజుల నుండి తన పార్సిల్ ఎక్కడ మిస్ అయిందో అని అధికారుల చుట్టూ తిరుగుతున్న కూడా పట్టించుకోని వైనానికి బాధితుడు మీడియాను ఆశ్రయించాడు. తను బెంగళూరు లో కొనుగోలు చేసిన దుస్తులు సుమారుగా లక్ష రూపాయలు విలువ ఉంటాయని వాటిని కార్గో ద్వారా బెంగళూరు నుండి మధిరకు పంపించేందుకు కస్టమర్ ఫామ్ లో 5000 రూపాయలు మాత్రమే విలువగా నమోదు చేశారని ఇది గమనించిన కొందరు ఉద్యోగస్తులు కావాలనే తన పార్సెలను తప్పించి ఇప్పటివరకు ఎటువంటి బాధ్యతను వహించకుండా కాలయాపన చేస్తున్నారని,అధికారులు అడిగితే కస్టమర్ డిక్లరేషన్ లో 5000 రూపాయలు మాత్రమే విలువ కలిగి ఉంది ఆ అమౌంట్ మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని అని అధికారుల అంటున్నారని మీడియాకు తెలియజేశారు. తన వస్తువుల విలువ లక్ష రూపాయలు అయినప్పుడు 5000 చెల్లిస్తారు. నా పార్సెల్ మిస్ అవ్వడానికి అధికారుల పాత్ర ఎంతైనా ఉంటుందని దీనిపై సజ్జనార్ గారు స్పందించి న్యాయం చేయాలని బాధితుడు మీడియా ద్వారా తెలియజేశాడు.. ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంఘటనలు ఇదే తరహాలో జరుగుతున్నాయని ఎవరూ కూడా సాహసం చేసి వారిని గట్టిగా నిలదీయలేకపోతున్నట్లు సమాచారం. రాష్ట్రంలో ఇదే సమస్యను ఎదుర్కొంటున్న అనేకమంది మీడియా ద్వారా నైనా పరిష్కారం జరుగుతుందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నారు.

# ఆలయ అభివృద్ధి కొరకు రూ. 20 కోట్ల నిధుల మంజూరుకు రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్

### త్వరలో రోడ్డు విస్తరణ ప్రత్యేక ప్రణాళిక

### సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జనవరి31, వాయిస్ టుడే ప్రతినిధి: వేములవాడ రాజన్న దేవాలయానికి హెచ్ఎండీఏ నుంచి రావాల్సిన రూ.20 కోట్ల నిధులు వెంటనే విడుదల చేయాలని హెచ్ఎండీఏ అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ, హైదరాబాద్ ట్రాఫిక్, గ్రేటర్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ వంటి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాగా, వేములవాడలో బ్రిడ్జి నిర్మాణానికి 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. అంతేకాకుండా వేములవాడ చెరువు సుందరీకరణకు ప్రత్యేక నిధులు ఇస్తామని హామీనిచ్చారు. త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సంబంధిత అధికారులు హాజరయ్యారు.

– ఆలయంలో జరుగుతున్న పనులపై పవర్ ప్రజెంటేషన్

– వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధి,బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి నమూనాలను, పార్కింగ్ స్థలంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను, శివార్చన మండప నిర్మాణలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా వీటీడీఏ వైస్ చైర్మన్ అనురాగ్ జయంతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించారు..

– ఆలయ అభివృద్ధి కి నిధులు విడుదల

–గతంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థాన అభివృద్ధికై హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ ద్వారా మంజూరు కాబడి నిలిచిపోయిన 20 కోట్ల నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. హెచ్ఎండిఏ సాఫ్ట్ లోన్ నిధుల ద్వారా జరుగుతున్న బద్దిపోచమ్మ ఆలయ అభివృద్ధి, శివార్చన మండప నిర్మాణం, గుడి చెరువు సుందరికరణ,నటరాజ విగ్రహ ఏర్పాటు,పార్కు నిర్మాణ పనుల్లో వేగవంతం పెంచాలన్నారు. బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధితో పాటు పార్కింగ్ స్థలాల్లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో వేగవంతం పెంచి సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు..

#### రోడ్డు విస్తరణ ప్రణాళిక

వేములవాడ పట్టణ ప్రజలతో పాటు రాజన్న భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా వేములవాడ మూలవాగు బ్రిడ్జి తో పాటు బ్రిడ్జి నుండి 800 మీటర్లు వరకు రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని సూచించారు. రోడ్డు విస్తరణతో పాటు మూలవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన 35 కోట్ల నిధులను త్వరలో విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

#### గుడి చెరువు ప్రక్షాళన

గుడి చెరువులోకి వివిధ కాలువల ద్వారా మురికి నీరు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. నూతన కాలువ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూతన మురుగు కాలువ నిర్మాణానికి %ర్ట% నిధుల విడుదల చేయాలని, మురుగు నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా నీరు శుద్ధి చేయాలని తెలిపారు. ప్రస్తుతం గుడి చెరువు విస్తీర్ణం,పార్కింగ్ స్థల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడగగానే నూతన మురుగు కాలువల నిర్మాణానికి యస్ టి ఎఫ్ నిధులు మంజూరు చేసిన, వీటీడీఏ సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తాం: సీఎం

### మంత్రి కొండా సురేఖతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్, జనవరి 31: సమ్మక్క సారలమ్మ జాతరను ఘనం గా నిర్వహించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జరగబోయే జాతర పోస్టర్లను మంత్రి కొండా సురేఖతో కలిసి సీఎం బుధవారం సచివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం జాతర ఏర్పాట్ల గురించి సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు.



# ఫిబ్రవరి 1 నుండి గ్రామాలలో బెల్ట్ షాపులను బంద్

### జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్

బాలానగర్ (వాయిస్ టుడే) : ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఉన్నతాధికారుల ఇన్స్ట్రక్షన్స్ మేరకు నియోజకవర్గంలోని బాలనగర్, రాజాపూర్, మిడ్జిల్ నవాబుపేట్ ఊరుకొండ పేట, మండలాలలో విధిగా బెల్ట్ షాపులను బందు చేయాల్సిందేనని జడ్చర్ల రూరల్ సిఐ నాగార్జున గౌడ్ ఆయా మండలాల వైన్స్ యజమానులకు సమాచారాన్ని తెలియజేశారు. బుధవారం ఈ మేరకు జడ్చర్ల సర్కిల్ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించిన వైన్స్ యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి బెల్ట్ షాపుల మద్యం పట్టుబడితే కఠిన చర్యలపై స్పష్టత ఇవ్వడం జరిగిందని బాలనగర్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా ఫిబ్రవరి 1 నుంచి గ్రామాలలో, తండాలలో ఎవరు కూడా బెల్ట్ షాపులను నడపవద్దని, బెల్టు షాపులకు మద్యాన్ని సరఫరా చేయకూడదని వైన్స్ యజమానులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు తప్పకుండా ప్రతి ఒక్కరు పాటించాలని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఎస్సై శ్రీనివాసులతో పాటు రాజాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి, మిడ్జిల్ ఎస్ఐ శివ కేశవ నాయుడు, వైన్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చిలుకూరు సర్పంచ్ నిడమానూరు సంధ్య వంశీ దంపతులకు సన్మానం

### ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు

చిలుకూరు( వాయిస్ టుడే ప్రతినిధి ) సర్పంచి పదవీకాలం నేటితో ముగియంతో పాటు జిల్లాలో ఉత్తమ సర్పంచిగా ఎంపికైన నిడమానూరి సంధ్య వంశీ దంపతులను ఈరోజు రాత్రి చిలుకూరులో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు ఆత్మసాక్షిగా పనిచేయాలి

### నేను ప్రైవేట్ పాఠశాలలో వెయ్యి రూపాయలతో పని చేశాను.. నల్లపు అంజలి

దోమకొండ జనవరి 31 వాయిస్ టుడే: సర్పంచులు ఆత్మసృష్టిగా పని చేయాలని కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్ అన్నారు, తాను వెయ్యి రూపాయలతో ప్రైవేట్ పాఠశాలలు పనిచేశాయని గుర్తు చేశారు. నేను దోమకొండ కు సర్పంచ్ అయితానని కలలో కూడా అనుకోలేదని, భర్త నల్ల శ్రీనివాస్ సహకారంతో సర్పంచులు గెలిచారని, దోమకొండలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినప్పటికీ, 20 శాతం మాత్రం చేసామని నా ఆత్మ సాక్షితోందన్నారు. మన కుటుంబమే కాదు, పక్క వారి కుటుంబం కూడా బాగుండాలని తాను కోరుకుంటాను అన్నారు

#### సేవకుడి నాయకుడైతె – ఫిరంగి రాజేష్..

సేవకుడైన నాయకుడైతే మండలం. గ్రామం. నియోజవర్గం. జిల్లా అభివృద్ధి చెందిన ఆయన పేర్కొన్నారు. నక్సలైట్ నుంచి వచ్చిన నేను ప్రజా పరిశీలించడంలో ముందు వాసులో ఉన్నానని పేర్కొన్నారు. బిజెపి. టిఆర్ఎస్. కాంగ్రెస్. సిపిఎం. సిపిఐ ఇతర పార్టీలు ఏదైనా వారికి సాయం చేస్తానని. వారికి సహాయం చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధి పై ఉందన్నారు.

ఎంపీటీసీ దోర్నాల లక్ష్మి మాట్లాడుతూ, నాకు మాట్లాడడం రాదు సామాన్యులకు న్యాయం మాత్రం చేస్తాను, అంటూ అధికారులకు పాత్రికేయులకు నమస్కారం అంటూ ముగించారు. ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ. ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు. రాజకీయ నాయకులకు ప్రజా ప్రజా ప్రతినిధులకు పదవి ముగింపు తప్పకుండా ఉంటుందని ఓటు అనే వజ్రాయణంతో మళ్లీ ప్రజా ప్రతినిధిగా ఎన్నికై రాజకీయంలోకి రావాలని ఆయన కోరారు.

– దోమకొండ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ. రాజకీయ ఇబ్బందులు తప్పయని ప్రతి ఒక్కరు ఉద్యోగులు రాజకీయ కచ్చితంగా పంచాయతి బాధ్యత ప్రతి ఉద్యోగి పై ఉందని దోమకొండ మండలం ఉత్తమ మండలం గా. దోమకొండ ఉత్తమ గ్రామ పంచాయతీగా. దోమకొండ మండలంలోని ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.

– మండల సమావేశాలు ఎంపీపీ శారద మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, జిల్లాస్థాయి అధికారులు మండల సమోసానికి విధిగా హాజరుకావాలని. హాజరై దోమకొండ మండలంలోని జిల్లాలో. రాష్ట్రంలో ముందు వరుసలే ఉంచేలా కృషి చేయాలని ఆమె ఆదేశించారు.

– ముత్యంపేట సర్పంచ్ సూరి ప్రకాశం మాట్లాడుతూ. నేను



వృత్తిద్య ఉపాధ్యాయుడు నాని, రాజ్యాంగాన్ని విద్యార్థులకు బోధించాను కానీ సమాజంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందన్నారు. ముత్యంపేటలో స్కూల్ స్థలాన్ని అక్రమించి మడిగలు వేసి అన్యాక్రాంతం చేశారని అలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ముత్యంపేట జిల్లాలో చెడుపల్లి తెచ్చుకుందాం తాము చింతిస్తున్నామన్నారు.

–దోమకొండ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ దోమకొండ మండలంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వారి సహకారంతో మునుముందు మంచి పనులు జరిగేలా అధికరణ పై ఉందని. వారి కృషితోనే దోమకొండ మండలం ఉత్తమ మండలంగా ఎంపికైందని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో పవన్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏయ్ మీనా, పిఆర్ ఏయ్ అధ సురేందర్ రెడ్డి, సిడిపిఓ రిచుష్మ, అధికారులు తమ తమ శాఖకు చెందిన అభివృద్ధి పనులను వంద పరిషత్ కార్యాలయంలో సభ్యులకు వివరించారు.

#### ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులు...

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగింది. ఎంపీపీ శారద అధ్యక్షునిగా సమావేశంలో కార్య నిర్వహణ అధికారి చిన్నారెడ్డి ఫోటో కాల్ పుల్లగించారు. అధికారులకు బదిలీ తప్ప అంటూ నూకదంపుడు ప్రసంగం చేసిన ఆయన. బదిలీ రాబోయే ఎలక్షన్లలో బదిలీ తప్పదు అన్న విషయాన్ని మరచి. ఆయనకు అన్యాయలుగా ఉన్న వారికి సమావేశంలోకి ఆహ్వానించి రాజ్యాంగాన్ని అవమానపరిచారు. మండల పరిషత్ లో ముందుగా సమస్యలను పరిశీలించాల్సింది పోయి. నాలుగు ఐదు శాఖల సమస్యలపై ప్రశ్నించి మండల పరిధి సమావేశాన్ని మామా అనిపించారు. వేదికపై మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి ఆసీనులు అయినప్పటికీ ఆమె మౌనం మండలానికి ప్రమాదకరమని ప్రజలు భావిస్తున్నారు. పాత్రికేయుల సైతం వారు పిలోకపోవడం. ప్రోటోకాల్ ఉల్లంఘించడం పై పాజికేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.